కథానిక :

ధర్మ నిలయం

శ్రీ "వల్లంపాటి"

శేఖరం చేతిలోని బెడ్డింగును నేల మీద పెడుతూ "నే పోయి వస్తానాన్నా" అన్నాడు వినయంగా. వెంకట నారాయణగారు తాగుతున్న చుట్టను విదిలిస్తూ "జాగ్రత్తగా మసలుకోవాలి శేఖరం, సత్యనారాయణరావుగారు చాలా పరువు, ప్రతిష్ట వున్న మనిషి. వారితో నీవు మాట్లాడేటప్పుడు జాగ్రతగా వుండాలి. నీ రాజకీయాలు, వెధవ్వేషాలు అక్కడగూడా వేశేవ్. వారు మనకు దగ్గరబంధువు, తప్పకుండా సహాయం చేస్తాడు. ఆఁ... అడ్రసు రాసుకొన్న కాగితం జాగ్రతగా వుంచుకో...పోయిరా" అన్నాడు.

శేఖరం నాన్నగారి కోసారి నమస్కరించి బెడ్డింగుతో బయటికి నడిచాడు.

శేఖరం బి. ఎ. వరకూ చదువుకొన్నాడు. మంచి తెలివైన వాడని అంటారు. ఆవూరి వాళ్ళింతా. బి. ఎ. ప్యాసయి 2 సంవత్సరాలు గడిచినా ఇంకా వుద్యోగంసద్యోగంలేదు. ఎన్నిటికోసమో ప్రయత్నించాడు. "నేను అప్లికేషన్ ఫారాలకూ రిజిస్టరుఖర్చులకూ వెచ్చించిన డబ్బులతో సుమారు ఒక నెల దినాలు మాకుటుంబం నడుస్తుంది' అనేవాడు శేఖరం. రెకమెండేషన్ లేకపోవటంవల్లనేమో ఆ వుద్యోగాలేవీ తనచాకా మిగల్లేదు. ఈసారి అది గమనించే రెకమెండేషన్‌కోసం మద్రాస్ ప్రయాణంకట్టాడు. శేఖరం జీవితంలో ఒకరి ముందు నిలిచి "దేహి" అనిగాని, కనీసం ఓ సహాయంకోసం అర్థించిగాని యెరుగడు. కానీ యీసారి వెళ్ళక తప్పడం లేదు. సత్యనారాయణరావుగారు తన తండ్రికి చెద తండ్రి కుమారుడు కాబట్టి తనకు తప్పకుండా సహాయం చేస్తాడనీ, అతని చేతిచలవ వల్ల తనకో వుద్యోగం వస్తుందనీ శేఖరానికి విశ్వాసం వుంది.

రైలు మద్రాస్ చేరేవరకూ లేనిపోని ఆలోచనలతో శేఖరం అలసిపోయాడు. సత్యనారాయణరావుగారి ధర్మమా అంటూ తనకో వుద్యోగం వస్తుంది. తన మొట్టమొదటి జీవితం యేం చేయాలన్నది పెద్ద సమస్యగా తయారయింది. తనకు జీతం వచ్చిన రోజే మంచి గడియారం కొనాలనుకొన్నాడు శేఖరం. ఇలాంటి ఆలోచనలతో బుఱ్ఱ వేడెక్కి పోయినా తీయటి ఆలోచనలు గాబట్టి విసుగు మాత్రం పుట్టలేదు.

మరునాడు ఉదయం 6 గంటలకల్లా మెయిలు మద్రాస్ చేరింది. రైలు దిగి జేబులో వున్న కాగితంకేసి ఒకసారి చూచి దారినబడ్డాడు. కడుపులో ఎలుకలు యుద్ధం చేస్తున్నట్లుంది. యెదురుగా కనబడ్డ హోటల్‌లోకిదూరి టిఫిన్ ముగించి బయటికొచ్చేసరికి సిగరెట్ తాగాలనిపించింది. కిళ్లీకొట్టు దగ్గరకొచ్చి బెడ్డింగుకు నేలమీదట్టి జేబులోకీ చెయ్యిని పోనిచ్చాడు. డబ్బులకోసం సిగరెట్లు కొనడానికి.

"శేఖరం నీవు వెళ్తున్నది ఓమర్యాదస్తుడివద్దకు. వారు యం. యల్. ఏ. నీకు తెలుసా. అలాంటివారి వద్దకు వెడుతూ సిగరెట్టు తాగుతావా వాసనెయ్యదూ?" అంది అంతరాత్మ తన క్షేమాన్ని కోరుతున్నట్లుగా. శేఖరానికి అంతరాత్మ చెప్పింది నూటికినూరు పాళ్ళూ నిజమనిపించింది. జేబులోకి డబ్బుల కోసం పోయిన చెయ్యి ఖాళీగానే వెనక్కు తిరిగొచ్చింది. నేల పెట్టిన బెడ్డింగు తీసుకొని బీడా బీడీ అంగళ్ళ వంకా, సిగరెట్లు తాగుతూ బజార్లగుండా వెంటన నడుస్తున్న వాళ్ళ వంకా నిరాశగా చూస్తూ వేడి వేడి నిట్టూర్పులు విడుస్తూ సాగిపోతున్నాడు.

మళ్ళీ వోసారి జేబులోవున్న కాగితం కేసి చూచి "సత్యనారాయణరావుగారి యిల్లెక్కడండీ" అన్నాడు యెదురైన పెద్ద మనిషితో. "యం. యల్. ఏ. సత్యనారాయణరావుగారి యిల్లేనా. ఇంకా కొంతదూరం పోవాలి" అన్నాడు. "అబ్బా" అన్నాడు శేఖరం ఆత్మగతంగా.

మరి కొంత దూరం నడిచేసరికి వో పెద్ద భవనం కనబడింది. దాని ముఖం మీద "ధర్మ నిలయం" అని వ్రాసి యుంది. శేఖరం ఆ భవనం కేసి నడిచాడు. ఆ భవనం గేటుబద్ద వేలాడుతున్న బోర్డుమీద "సత్యనారాయణరావు యం. యల్. ఏ." అని వ్రాసి యుంది. భవనం పేరు "ధర్మనిలయం" భవనం యజమాని పేరు "సత్యనారాయణరావు". కాబట్టి తనపరిచయంకూడా సహాయం చేస్తాడు తన చిన్నాన్న అనుకున్నాడు శేఖరం. ముఖం మీద వున్న చెమటను జేబులోవున్న చేతి గుడ్డతో తుడుచుకొని, చెదరిపోయిన క్రాపును గోళ్ళతోనే దువ్వుకొని భయపడుతూ లోపల ప్రవేశించాడు. భవనం చుట్టూరా మంచి తోట, తోటలోని భవనం, దీనపేరూ, భవనం యజమాని పేరు చూస్తుంటే నిజంగానే యిది ధర్మానికి నిలయం అనిపించినది శేఖరానికి.

వరండాలోనుమూలో పది పదిహేను గుమస్తాలు. భయంభయంగా వరండా మెట్లెక్కి ఓ బెంచీమీద కూలబడ్డాడు. వరండాలో చాలా బెంచీలున్నాయి. వాటిని చూచి ప్రతిదినం సత్యనారాయణరావుగారి దర్శనాని కెందరొస్తారో వూహించుకోవచ్చు. శేఖరం కూర్చొన్న బెంచీ రెండో చివర యెవరో వోకాయన కూర్చున్నాడు. చూస్తే చదువుకొన్నవాడిలా వున్నాడు. తనలాగే యేదో వుద్యోగానికి రెకమెండేషన్ కోసం వచ్చాడేమో అనుకొన్నాడు శేఖరం.

సుమారిలా పదిహేను నిముషాలు కూర్చున్నాతన్నెవరూపలుకరించలేదు. తను వచ్చేసరికి ఆదరించి, యింట్లోకి తీసుకెళ్లి భోజనం చేయమని మర్యాద చేస్తారనుకొన్నాడు. కానీ, అదేమీ లేదాయె. సత్యనారాయణరావుగారి ప్రవర్తన చూస్తుంటే శేఖరానికి కోపమొచ్చింది. "కానీ, వారికెన్ని పనులో" అంటూ తన కోపాన్ని తానే తగ్గించుకొన్నాడు. ఇంతకూ సత్యనారాయణరావుగారు ఊరిలోనే వున్నారా అన్న సందేహం కలిగింది.

ఈ సాకుతో తన బెంచీ చివర కూర్చున్నాయనవరో తెలుసుకోవాలను కొన్నాడు శేఖరం "సత్యనారాయణరావుగారు వూర్లో నే వున్నారా అండీ?" అన్నాడు శేఖరం తనబెంచ్ మేట్‌తో. ఆయనగారి వైపుకన్నా తిరక్కుండానే "వున్నారండీ" అన్నాడు ముక్తసరిగా. శేఖరానికి నిరాశకలిగింది ఆయన్ను మాట్లాడ్డానికి దిందలేకపోయామే అని.

తన కెదురుగావున్న బెంచీలో యెవరో యిద్దరు మధ్య వయస్కులు కూర్చున్నారు. వాళ్లో ఒకాయనరెండో లోపలికి "మేమయ్యా! నే చెప్పినట్లు. వెంకడికీ, రామన్నకూ పట్టాలిప్పించకుండా రెడ్డిగారిని సాగు చేసుకోనిచ్చామా అంటే ఆకూలి ముండాకొడుకుల పొగరూ అణుగుతుంది, రెడ్డి దగ్గర్నుంచి మనకింతో అంతో ముడుతుందో అన్నారు చెవి కొరుకుకురూ. "నిజమేగానీ ఆ కూలి ముండా కొడుకులు వూరికే వుంటారా" అన్నాడు రెండో ఆయన భయపడుతూ. శేఖరానికి ఆరికాలి మంట నెత్తికెక్కింది. "ధర్మ నిలయం"లో ఈ అధర్మపు కూతలు కూస్తున్న వీళ్లెవరా అనుకొన్నాడు.

ఇలానే రెండు నిముషాలు గడిచాయి. ఇంతలో యిద్దరు వ్యక్తులు లాయర్ల డ్రస్సులో ప్రవేశించారు. వాళ్లో మొదట నడుస్తున్నాయన "చూడండి నా "క్లయింటు" నిజంగానే మర్డర్ చేశాడు. కేసు ప్రూఫ్ కావడానికి కావలసినంత సాక్ష్యంవుంది. నాకు 800 రూపాయలిచ్చాడు పాపం. మేజిస్ట్రేటుగారికి 4 వందలు ముట్టచెప్పి ఎలాగైనా వ్యవహారం సరిచేయించాలి" అన్నాడు యింగ్లీషులో, యెవరూ అర్థంచేసుకోలేరన్న ధీమాతో. రెండో ఆయన "దానికెందుకోయ్ అంత గాభరా. సత్యనారాయణరావుగారు మీకు బంధువేగా. ఆయనచేత ఫోన్‌లో ఓ మాట చెప్పించావంటే చాలదూ" అన్నాడు తనేదో కనిపెట్టినట్లు. "అందుకేగా వస్తూంటా" అన్నాడు మొదటి లాయరు తనకా విషయం మొదటే తెలుసున్నట్లుగా చూస్తూ. వాళ్ళు మాట్లాడుకొంటూ లోపలకు సరాసరి వెళ్ళారు.

శేఖరానికి చాలా చిరాకేసింది. సత్యనారాయణరావుగారిని నిజమైన సత్యవ్రతుడనుకొన్నాడు. గానీ, ఖూనీకోర్లను తప్పించేవాడనుకోలేదు.

ఇలా పదిహేను నిమిషాలు గడిచాయి. ఎవరూ మాట్లాడకపోవటం వల్ల శేఖరానికి చాలా విసుగ్గా వుంది. తన బెంచీ చివర కూర్చునాయన "మీ చేవూరండీ" అన్నాడు.

తనను పరిచయం చేసుకోవడానికేమో. "మాది చిత్తూరండీ"అన్నాడు శేఖరం రసలో మాట్లాడే మహాను భావుడు దొరికినందుకు సంతోషిస్తూ. "మీరు రావటం కూడా సత్యనారాయణరావుగారి కోసమేనా" అన్నాడాయన తను వచ్చింది వారికోసమేనని మూచాయగా తెలియజేస్తూ.

"బా"నన్నాడు శేఖరం.

"యేం"అన్నాడాయన తెలుసుకోవాలనే వుత్కంఠను కనుబరుస్తూ.

శేఖరానికి పెద్ద సమస్యే యెదురైంది. నిజం చెప్పాలా వద్దా అని కొంతసేపు యోచించి, నిజం చెప్పేద్దామన్న నిర్ణయానికొచ్చి "ఓ వుద్యోగానికి రికమెండేషన్ కోసం" అన్నాడు తాపీగా.

అందు రాయన చిరునవ్వుతో "మీ తేం పిచ్చండీ? యేమైనా డబ్బు ముట్టచెప్పారా? ఆఁ... ముట్టచెపితే మాత్రం ప్రయోజనమేంటి? నాకు గూడా ఓ రికమెండేషన్‌తో పనుండి పంచ రూపాయలు సమర్పించాను. కానీ మాకు మాసాలు గడచినా అతీగతీ తెలియలేదు. అందుకే యేదో ఏకటి అడిగి తెలుసుకు పోదామని వచ్చాను. ఉద్యోగమైనా యిప్పించాలి. లేదా నా పంచ రూపాయలైనా వాపసివ్వాలి. అంతే. యేదో ఒకటి తేల్చుకోవాలి తీరికం" అన్నాడాయన కోపంగా.

శేఖరానికి చచ్చినంత పనైంది. "సత్యనారాయణరావుగారు లంచం కూడా తీసుకొంటాడా" అన్నాడు ఆశ్చర్యంగా.

"లక్షణంగా" అన్నాడాయన కోపంగానే.

శేఖరానికి నిజంగానే ఆశ్చర్యమేసింది. ధర్మనిలయంలో ప్రవేశించింది మొదలు తను వింటున్నది అధర్మాన్నే.

"ఇంట్లోంచి యెవరో నౌకరు బయిటికొచ్చాడు. సత్యనారాయణరావుగారేం చేస్తున్నారు" అన్నాడు శేఖరం.

"ఆఁ...వున్నాడు,లింపే".

"కొంచెం మాట్లాడాలి. లోపలికెళ్ళి చిత్తూరు నుంచీ శేఖరం వచ్చాడని కొంచెం చెబుతావూ" శేఖరం ప్రాధేయపడ్డాడు.

"ఏదీ మామూలు తే" అన్నాడు నౌకరు.

"ఎంత"

"రూపాయి మాత్రం."

జేబులో చేయిపెట్టి రూపాయితీసి తన అడ్రసు చిన్న కాగితంమీద వ్రాసి యిచ్చి యిస్తూ "పోయి యిదియివ్వు" అన్నాడు శేఖరం.

నౌకరు లోపలికెళ్ళి వచ్చి "పది నిముషాలు తర్వాతపోయి మాట్లాడండి" అని ఎక్కడికో వెళ్ళిపోయాడు.

శేఖరానికి చాలా సంతోషమైంది. ఎవరి విషయంలో ఎలా వున్నా తన విషయంలో చాలా వుదారంగా ప్రవర్తించి యింటర్వ్యూ యిచ్చినందుకు.

పది నిముషాల తర్వాత భయపడుతూనే లోపల ప్రవేశించి తలుపులు మూసి వుండటంవల్ల అక్కడే నిలిచాడు. లోపలున్న హాల్లో ఎవరోయిద్దరు మాట్లాడుతున్నారు. వాళ్ళిద్దర్లో ఎవరో ఒకాయన బిగ్గరగా నవ్వుతున్నాడు. నవ్వుతున్నాయన నవ్వాపి "దానికింత దిగులెందుకోయ్, పోడిపోతామా? డబ్బు బాగా ఖర్చుపెట్టు. ఓట్లుకొను. ఫ్యాక్టరీ యజమాన్లతో మాట్లాడి కార్మికుల్ని ఆదినం బయటికి రానివ్వకుండని చెప్పు. బీద వెధవలమీద నాల్గు పైపుల నుంచీ వత్తిడి తీసుకురా. నే చెప్పినవన్నీ చేశావంటే మునిసిపల్ "చైర్మన్" గాదు ఇండియాకు ప్రధాన మంత్రివవుతావు" అన్నాడు.

శేఖరం యిదివిని నిశ్చేష్టుడయ్యాడు. ఇంతసేపూ మాట్లాడినాయన సెవరో తెలుసుకోవాలని వుత్సాహం కలిగింది.

చిన్నగా తలుపులోనికి లోపల ప్రవేశించాడు. లోపల యెవరో ఒకాయన "ఎవరక్కడ" అన్నాడు కఠినంగా.

"నేనండి" అన్నాడు శేఖరం నమస్కరిస్తూ.

"నేనంటే" అన్నాడాయన మళ్ళీ ప్రతినమస్కరించకనే.

"మాది చిత్తూరండీ. వెంకటనారాయణ కుమారుణ్ణి. మా నాన్న మీకు వుత్తరం గూడా రాశాడు" అన్నాడు శేఖరం లోపల భయమున్నా బయటికి బాగానే.

"వెంకటనారాయణా, ఎవరాయన" మళ్ళీ అదేరకం.

"మీ చిన్నాన్న కొడుకు గదండీ" అన్నాడు శేఖరం శ్రీవారు పరిచయమైన బంధుత్వాన్ని జ్ఞప్తికితెస్తూ. మళ్ళీ ఆయన బిగ్గరగా నవ్వాడు. ఇప్పుడు తెలిసింది శేఖరానికి అప్పుడు యెవరు నవ్విందీ, ఎన్నికల్లో గెలవడానికి వుపదేశాలు చేసేందెవరూను. సత్యనారాయణరావుగారు నవ్వాపి "యేమోయ్ వీరభద్రం! యీ లోగా పనులుండి దేభిరించడానికి వచ్చేవాళ్ళంతా బంధుత్వాలు కూడా కలుపుకు వస్తున్నారు" అన్నాడు.

శేఖరానికి చాలా కష్టమనిపించింది. మళ్ళీ ఆయన "నీవేం చదివావ్. ఇంతకూ విజిటింగ్ కార్డు పంపకుండా ఎలా వచ్చావ్" అన్నాడు.

"మీ జవాను ద్వారా పంపానండీ" అన్నాడు శేఖరం.

"అబ్బాలు కూడానా? యింతకూ నీవేం చదివావయ్యా!" అన్నాడు. "ఎంప్లాయిమెంట్ ఆఫీసర్" పోజు పెడుతూ. శేఖరం అహం దెబ్బతినింది. ధర్మ నిలయపుబండారం అర్థమయింది. సత్యనారాయణరావుగారి వద్ద నుండీ వారి జవాను వరకూ యెవరి కెవరూ తీసిపోరుకొన్నాడు.

"ఎంతవరకూ చదివావయ్యా అంటే జవాబు చెప్పవేం మూగా ఏం" అన్నారు రావుగారు కోపంగా.

"బి. ఏ."

"ఈ రోజుల్లో కానీకొక బి. ఎ. దొరుకుతాడు. ఏమోయ్ నీ ఫ్యాక్టరీలో గుమాస్తాకావాలటగా వుంచుకోరాదూ" అన్నాడు వీరభద్రంతో.

"ఈ మాదిరిగా వుండే నూటురాయుళ్ళు మనకు పనికొస్తారండీ" అన్నాడు వీరభద్రంగారు సాగదీస్తూ, శేఖరానికి చాలా కోసమొచ్చింది. కానీ అణుకుకున్నాడు. లోటి మానవుడితో మాట్లాడటానికి కూడా చారకాని దడమ్మలంతా ఎం. ఎల్. ఏలుగా వుండబట్టే దేశం యిలా అఘోరిస్తోందనుకొన్నాడు. "ఆఁ...పని కొస్తాడు లేవోయ్"అని వీరభద్రంతో అని శేఖరంతో "మొదటి తేదీనుండి పని చెయ్యి. నెలకు 60 రూపాయలిస్తాను. మాటమాటికూ రూల్సుమాట్లాడకుండా పని చెయ్యి" అన్నాడు రావుగారు. "క్షమించండి" మా నాన్న మీకు వుత్తరం రాసిన ఆ ఇంజనీరాఫీసు భాగీ సంగతి..."అంటుండగానే సత్యనారాయణరావుగారు"యిప్పించిన వుద్యోగం చేయడానికిలేకపోగా, మరో వుద్యోగం కావాలీ...ఇదీ వరస యి బి. ఎ. తో. ఆపేవి కుదరవు వెళ్ళు" అన్నాడు ఉగ్రంగా.

"వస్తానండీ, మీ వుద్యోగానికి వెయ్యి నమస్కారాలు" అంటూ శేఖరం బయటికి నడిచాడు. వరండాలోనాలు పెట్టగానే "యేమైందండీ" అన్నాడు శేఖరం బెంచ్ మీట్ ఆతృతగా.

శేఖరం జవాబైనా చెప్పకుండా బెడ్డింగుతీసుకొని ధర్మనిలయం బయటికి నడిచాడు. ధర్మనిలయం ముందురోడ్డు మీద నిల్చున్నాడు.

కరణాలమాటలు, లాయర్ల బేరాలు, జవాను మోసం, తను కూర్చున్న బెంచీ చివర కూర్చున్నాయన చెప్పిన కథనం, సత్యనారాయణరావుగారి ప్రవర్తనా అన్న ఓసారి జనోపేక్షిలో పొగడి తర్వాత పోకటిగా మెరిశాయి. శేఖరం మళ్ళీ ఆ భవనంకేసి చూచాడు. దానిముఖంమీద "ధర్మనిలయం" అని వ్రాసివుంది. గేటుబద్ద వేలాడుతున్న బోర్డుమీద "సత్యనారాయణరావు యం. యల్. ఏ." అని వ్రాసివుంది. శేఖరం మళ్ళీ ఓసారి చదివాడు. "ధర్మ నిలయం, సత్యనారాయణరావు." ఇది ధర్మనిలయం గాదు రా బాబూ "ప్రపంచానికి ప్రతిబింబం" అని అనిపించింది శేఖరానికి.

ప్రాక్పశ్చిమసాంస్కృతికవారం యూనెస్కో కార్యక్రమంలో పోలెండు ముందంజ

"ప్రాచ్య దేశాలతో సాంస్కృతిక సాన్నిహిత్య" వారం జరపాలనే యూనెస్కో నిర్ణయాన్ని అమలు జరిపిన మొట్టమొదటి యూరోపియన్ దేశం పోలెండ్. ఈ వారోత్సవ కార్యక్రమంలో అనేకంగా పత్రికా వ్యాసాలు వెలువడ్డాయి; రేడియో ప్రసారాలు, వుపన్యాసాలు జరిగాయి. ఫిల్ములప్రదర్శన మొదలైనవి జరిగాయి. ఇందుమూలంగా పోలెండ్‌లోని లక్షలాది ప్రజలకు, ప్రాచ్య ప్రజల సాంస్కృతిక విలువలనూ, వారెదుర్కొంటున్న సమస్యలనూ మరింత బాగా అర్థం చేసుకోడానికి వీలుకలిగింది.

ప్రాక్పశ్చిమ దేశాలు తమ సాంస్కృతిక విలువలను పరస్పరం అవగాహన చేసుకొనేందుకై ఒక దశవర్ష కార్యక్రమంచేసింది యూనెస్కో. దీనికి రాజకీయాలతో ప్రసక్తి లేదు.

పోలెండ్‌లోని ప్రధాన నగరాలన్నిటిలో గల అంతర్జాతీయ పత్రికా పుస్తక క్లబ్బులు యీ వారాన్ని బరపడానికి వుత్సాహంగా ముందుకు వచ్చాయి. ఈ క్లబ్బులు ప్రాచ్య విషయాలమైగల పోలిష్ గ్రంథాల ప్రదర్శనమూ, ప్రాచ్య ప్రజల నాగరికత, జీవిత విధానం, కళలను తెలియజేసే ఛాయా చిత్ర ప్రదర్శనమూ ఏర్పాటు చేశాయి. లాడ్జ్, క్రాకో, బయలిస్టాక్, పోస్టలిన్, గ్డినియాల వంటి ప్రధాన పోలిష్ నగరాలలోని క్లబ్బులలో ఇండియా, చైనా, సిలోన్, జపాన్, ఇండోనేసియా, ఇరాన్‌ల గూర్చి ప్రత్యేక వుపన్యాసాలు ఏర్పాటు చేయబడ్డాయి. పోజ్నాన్‌లో, వార్సా విశ్వవిద్యాలయానికి చెందినభారతీయ పండితుడు ఆచార్య హిరాన్‌మోయ్ ఘోషాల్ ఆధునిక భారతీయ సారస్వతాలుగూర్చి ఒక వుపన్యాసమిచ్చారు. పోలిష్-భారతీయ మిత్రతా సంఘంవారి ఆహ్వానం వుపన్యాసాలుకూడా గొప్ప ఆసక్తిని రేకెత్తించాయి. ఈయన న్యూఢిల్లీలోని పోలిష్ రాయబార కార్యాలయంలో కొద్దిసంవత్సరాలపాటు పనిచేసినప్పుడు భారతదేశంగురించి తాను తెలుసుకున్న విషయాలనీ ప్రసంగాలలో తెలియజేశారు.

పోలిష్ భారతీయ మిత్రతాసంఘం వార్సాలో, ప్రస్తుతం అక్కడ విద్యనభ్యసిస్తున్న భారతీయులతో అనేక సమావేశాలనూ, మహాత్మాగాంధీ ఆత్మకథనుగూర్చి ఒక చర్చనూ, నీలో నీన్ కళా ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘం రాష్ట్రీయళాభలు కూడా యిటువంటి కార్యక్రమాలను జరిపించాయి.

వార్సాలో కొత్తగాకట్టిన ఒకవీధికి రవీంద్రనాథ్ టాగూర్ పేరుపెట్టడం యీ కార్యక్రమాల్లో ఒకముఖ్యఘట్టం. ఈ సందర్భంలో యీ దిగువ విధంగా లిఖింపబడిన ఒక ఫలకం అవిష్కరించబడింది.

రవీంద్రనాథ్ టాగూర్ 1861 - 1941. భారతీయ మహా రచయిత, తత్వవేత్త, విద్యావేత్త, ప్రజాసేవకుడు నోబుల్ బహుమాన గ్రహీత పోలెండ్‌కు మిత్రుడు.

ఈ మాటలు వారార్సా ప్రజలకు ఈ మహాపురుణ్ణి సర్వదా జ్ఞాపకం చేస్తూవుంటాయి; పోలిష్ ప్రజలకు ఈ మహాకవి పేరు భారతజాతీయ సంస్కృతికీ, భారతదేశ స్వాతంత్ర్య ప్రియత్వానికీ చిహ్నం.

వార్సా ప్రజా కౌన్సిల్ అధ్యక్షుడు (మేయర్) మిస్టర్ ద్వారకోవ్‌స్కీ ఈ ఫలకాన్ని ఆవిష్కరించారు. యీ వుత్సవానికి భారతీయ తాత్కాలిక రాయబారి శ్రీ ఎస్. కె. రాయ్, ప్రొఫెసర్ సుధీన్ ఘోష్‌లు హాజరయారు. వీరి సందర్శనంలో బెంగాలీలో ప్రసంగించారు. పోలిష్ అంతర్జాతీయ వ్యవహారాల సంఘానికి అతిథిగా పోలెండ్ సందర్శనార్థం వచ్చిన లోక్‌సభ సభ్యుడు శ్రీ జె. అల్వా, అనేకమంది పోలిష్ ప్రభుత్వ, పురపాలక ప్రతినిధులూ కూడా యీ వుత్సవానికి వచ్చారు.

రాష్ట్రీయ యువజన సంస్కృతీ మందిరాలూ, అంతర్జాతీయ పత్రికా పుస్తక క్లబ్బులే కాకుండా అనేక యితర సంఘాలూ, సంస్థలూ కూడా యీ వారోత్సవ విజయానికి దోహదం చేశాయి. అసలీ వారం యింతగా జయప్రదమవుతుందని నిర్వాహకులుకూడా అనుకోలేదు.

ప్రాయోగిక యూనెస్కో పాఠశాలల గురించి యిక్కడ పేర్కొనడం సముచితం. పోలెండ్‌లో అటువంటివి పదమూడు పాఠశాలలు తెరువబడ్డాయి. ఈ పాఠశాలల్లో, దూమాలు పాఠశాలల్లో కంటే, ప్రాచ్యదేశాల చరిత్ర, భూగోళం, సాహిత్యాలను గూర్చి ఎక్కువగా చెబుతారు. ఈ కార్యక్రమం జయప్రదమైతే దానిని యితర పోలిష్ పాఠశాలల్లో కూడా ప్రవేశపెడతారు. ఈ వారోత్సవ సందర్భంగా, ఇటువంటి ఏడు పాఠశాలల్లో, పోలెండ్‌లోగల ఏషియన్ విద్యార్థులతో సమావేశాలు బాలలకు ప్రాచ్య సంగీతనృత్యకళల కార్యక్రమంతో వేడుకలు ఏర్పాటయాయి.

ఈ "ప్రాక్పశ్చిమ సాంస్కృతిక వారోత్సవం"వల్ల ఉత్తేజితులై పోలిష్ ప్రజలు ప్రాచ్యదేశాల గురించి మరింతగా సమాచారం కోరుతున్నారు. ఈ వాంఛ నీడేర్చడానికై యీ వారోత్సవ నిర్వాహకులు తమ శాయశక్తులా కృషి చేస్తున్నారు.

సన్నిహిత సంబంధాల అభివృద్ధి, ఆధునిక చరిత్రపోకడ యిచ్చి, "ప్రాచ్యం ప్రాచ్యమే, పశ్చిమం పశ్చిమమే, యీ రెండూ ఎన్నడూ కలియవు" అనే కిప్లింగ్ మాటలను ఖండిస్తున్నాయని యీ వారోత్సవ ఘనవిజయం వెల్లడించింది.

సినిమా

మా యింటి మహాలక్ష్మి

షూటింగు పూర్తి అయిందనీ, ఫిబ్రవరి మొదటి వారంలో సెన్సారు అవుతుందని తెలుస్తోంది.

హైద్రాబాదులో మరొక చిత్రం

సారధి స్టుడియోస్‌లో చలనచిత్ర నిర్మాణం చురుకుగా సాగుతోంది. సారధి వారి ప్రొడక్షన్ నెం. 2, నిర్మాణం జరుగుతోంది. వారే "కులదైవం" చిత్రం ఫిబ్రవరిలో ప్రారంభించుతారని తెలుస్తోంది.

హిందీ చిత్రాలు

ఫిల్లీకాభన్ ఫిబ్రవరి 5వ విజయవాడ, గుంటూరులలో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలో నూతన్, కిషోర్, నటించుచున్నారు.

కాలాపానీ

విజయవాడలో ఫిబ్రవరి 6, 7 తేదీలలో విడుదలవుతుంది. ఈ చిత్రంలో దేవానంద్, మధుబాల, నళినీజయవంత్ నటించుతున్నారు.

ఫిబ్రవరి విడుదలలు

జింబో, అనగా అనగా ఒకరాజు, అంతాఇద్దరే వీరసింహ మొదలుగా డబ్బింగు చిత్రాలు, రాజాబులయ సింహా విడుదలవుతాయని తెలుస్తోంది.

పగటిచుక్క రేచుక్క

ఈ చిత్రనిర్మాణం బహు చురుకుగా జరుగుతోంది. తెలుగు ఉగాదికి విడుదలవుతుందని తెలుస్తోంది.

రాజమకుటం

శ్రీ వి. యన్. రెడ్డి నిర్మించుతున్న రాజమకుటం నిర్మాణం పూర్తికావచ్చిందని, ఏప్రియల్‌లో విడుదలని తెలుస్తోంది.

కూతురు కాపురం

ఈ చిత్రనిర్మాణం పూర్తికావచ్చిందని, మార్చిలో విడుదలవుతుందని తెలుస్తోంది.

లోపం దేశంలో గాని ప్రజలలోగాని లేదు

సమాజ విధానమే భారత - చైనాల అభివృద్ధిలో భేదాలకు కారణం

(3 వ పేజీ తరువాయి)

మారింది. ఇంతకుముందుచెప్పిన 1958 లోని బ్రహ్మాండమైన విజయాలు' ఈపంథా యొక్క ప్రత్యక్ష ఫలితాలే. ఉత్పాదక శక్తుల ఉరకలు వేసే పురోగమనం; సోషలిస్టు చైతన్యమూ, తిరిగి ఉత్పత్తి సంబంధాలలో మరింత అభివృద్ధిని కలుగచేశాయి.

జూలైనుండి అక్టోబరులోగా - నాల్గునెలల్లో - 50 కోట్ల చైనా గ్రామీణ ప్రజలు, సహకార సంఘాల నుండి ప్రజాకమ్యూన్ల దశకు ముందుకు పోయారు. ఇంకా ఇతర విషయాలను అలావుంచి, ఫ మిస్టీ యాజమాన్యం నుండి (సోషలిస్టు యాజమాన్యంలో క్రిందిదశ) యావత్తు ప్రజల యాజమాన్యానికి (సోషలిస్టు యాజమాన్యంలో ఉన్నతదశ) పరివర్తన చెందే దశ ఆ విధంగా ప్రారంభమయింది.

ఇదే సమయాన చేతిపరిశ్రమల సహకార సంఘాలు, ప్రభుత్వ యాజమాన్యపు ఫ్యాక్టరీలుగా పరివర్తన చెంది ప్రారంభమయ్యాయి.

ఇక కొద్దిసంవత్సరాలలో సోషలిస్టు యాజమాన్యపు ఉన్నత స్వరూపం (యావల్ ప్రజల యాజమాన్యం) చైనాలో సర్వత్రా ఏర్పడుతుంది. ఆర్థిక విధానం ఒకేరంగంచేతిలో అనగాపబ్లిక్ రంగంచేతిలో మాత్రమే ఉంటుంది. అపుడు ఉత్పాదకశక్తుల అభివృద్ధి స్థాయినుండి, సోషలిజంనుంచి కమ్యూనిజానికి పరివర్తన అయేందుకు వీలుగా విడిపించే ప్రజాతంత్ర కర్తవ్యాలను కూడా పూర్తిచేయలేదు.

ఈఅపజయం ఏదో యాదృచ్ఛికంగా జరిగిందికాదు. భారత రిపబ్లిక్ ఏర్పడిన నాటి నుండి వానిని నడుపుతున్న ప్రభుత్వవర్గ స్వభావంలోనే ఈ అపజయానికి పునాదివుంది. ఈ రిపబ్లిక్‌లో రాజకీయ అధికారం బూర్జువావర్గం చేతిలోవుంది. అర్థ-భూస్వామ్య, అర్థ-పెట్టుబడిదారీ, మధ్యతరగతి వ్యక్తుల సపోర్టుతో ఈ అధికారాన్ని బూర్జువావర్గం చెలాయించుతోంది. భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలను, సామ్రాజ్యవాద దోపిడిని రద్దు చేయడానికి సహితం, బూర్జువా వర్గానికిగల వర్గపరిస్థితి పరిమితులు అడ్డంకిగా వున్నాయి. ఆర్థిక విధానాన్ని సోషలిస్టు పరివర్తనం కావించే ప్రాతిపదికపై, పెట్టుబడిదారీ విధానాన్ని, పెట్టుబడిదారీదశ పూర్వఉత్పత్తి సంబంధాలను రద్దు చేయడం అనేది తనపనిగా పెట్టుకోలేదు బూర్జువావర్గం.

"సోషలిస్టు తరహా సమాజం" అని మన బూర్జువావర్గం ప్రకటించిన మాట నిజమే. కాని సోషలిజం అంటే దాని కున్న అవగాహన విచిత్రమైనది. దాని స్వంత ఊహలోనిది. దాని స్వంత వర్గ ప్రయోజనాలకు ఉపయోగపడేది. ఆర్థికాభివృద్ధికి నిజంగా కావలసింది మాటలుగాదు, చేతలు; ప్రగల్భ నినాదాలు కావు, వాస్తవ చర్యలు. దున్నపోతుకు "ఆవు" అని చీటీ అంటించినంత మాత్రాన ఆదిపాలు ఇవ్వదు.

భారతదేశానికిగల సహజ సంపదలు, దాని ప్రజలశక్తిసామర్థ్యాలు చైనాలోవలెనే మన దేశంకూడా ఆర్థికాభివృద్ధిని సాధించడానికి అనుకూలంగా వున్నాయి. కాని ఈశక్తి సంపదలను ఆచరణలోకి తీసుకురావాలంటే, మన ఆర్థికవిధానాన్ని ప్రస్తుత శృంఖలాల నుండి తప్పించాలి. ఇందుకు మొదటి (నూతన ప్రజాతంత్ర) దశలో సామ్రాజ్యవాద దోపిడీ నుండి, భూస్వామ్య శృంఖలాలనుండి, ముఖ్యంగా పెట్టుబడిదారీ విధానం యొక్కొన్ని ప్రత్యేక దుష్టస్వభావాల నుండి తప్పించాలి. రెండవ (సోషలిస్టు) దశలో మిగిలిన పెట్టుబడిదారీ శృంఖలాలనుండి, పెట్టుబడిదారీ పూర్వ సంబంధాలనుండి తప్పించాలి.

దేశాన్ని అలాంటి విప్లవ పథాన ఉంచడం, కార్మికవర్గం యొక్క తదితర భారతప్రజల యొక్క ప్రధాన కర్తవ్యం. అందుకుగాను సరియైన తగిన పోరాటంద్వారా, నూతన ప్రజాతంత్ర కర్తవ్యాలను సాధించడానికి కార్మికవర్గం పూనుకొనడం అవసరం. ఆ కర్తవ్యం: మొదట ప్రజాతంత్రఉద్యమంలో, ఆతర్వాత ప్రజాతంత్ర ప్రభుత్వాలలో తుట్టతుదకు ప్రజాతంత్ర రాజ్యాంగం (స్టేట్) లో బూర్జువా వర్గంనుండి నాయకత్వాన్ని లాక్కోడం. అదీ ఇప్పటి కర్తవ్యం. అదీ ఆర్థిక సంపదను పుష్కలంగా పెంపొందించే మార్గం.

కృష్ణదేవి పేటలో పశువులకు జబ్బులు

కృష్ణదేవిపేట, జనవరి 28

నర్సీపట్నం తాలూకా పాత కృష్ణద